సాక్షి ఏలూరు

బుధవారం : 20 , డిసెంబర్ , 2023



జిల్లా కమిటీల నియామకం

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సా ర్‌సీపీ అనుబంధ విభాగాల జిల్లా కమిటీ లను మంగళవారం ప్రకటించారు. ..8లో



హనుమద్ కల్యాణం

జంగారెడ్డిగూడెం రూరల్: మద్ది క్షేత్రంలో సువర్చలా హనుమద్ కల్యాణం నేత్రపర్వం గా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో కల్యాణాన్ని వీక్షించారు.



పంచదారతో అభిషేకం

ఉంగుటూరు: చేబ్రోలు సుబ్రహమణ్యస్వామికి మంగళవారం 2,222 కిలోల పంచదా రతో అభిషేకం చేశారు. 16 జంటలు సహస్ర పుష్పార్చన నిర్వహించారు.

పేదల చదువుకు చేయూత

- నాలుగేళ్లలో విద్యాదీవెనలో రూ.360.95 కోట్ల లబ్ధి
- జగనన్న వసతి దీవెనలో రూ.142.96 కోట్ల ప్రయోజనం

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా, వసతి దీవెనలు బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీబీఎస్, డిప్లమో వంటి కోర్సులు చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదల చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రయోజనకరంగా ఉన్నాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. ఎస్సీ వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, క్రిస్టియన్ మైనార్టీ, ఈబీసీ, ముస్లిం మైనార్టీ, కాపు వెల్ఫేర్ కార్యాలయాల ద్వారా ఆయా వర్గాల విద్యార్థుల చదువులకు వసతి దీవెన, విద్యాదీవెన పథకాల్లో నిధులు అందజేస్తున్నారు. విద్యార్థుల కాలేజీ ఫీజుల మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయడంతో పాటు హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులకు వసతి దీవెన పథకం ద్వారా ఆర్థిక సహకారం అందిస్తుంది. దీంతో తమలాంటి పేదింటి విద్యార్థుల ఉన్నత విద్య కల నెరవేరుతుందంటూ ఆయా వర్గాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలు క్రమం తప్పకుండా విద్యా, వసతి దీవెనల పథకాల ద్వారా ఏలూరు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. ప్రతీ ఏటా ఒక్క ఏలూరు జిల్లాలోనే 35 వేల నుంచి 38 వేల పైచిలుకు విద్యార్థులు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇంతవరకూ జగనన్న విద్యాదీవెనలో జిల్లాలో రూ.360.95 కోట్లు, వసతి దీవెన పథకంలో రూ.142.96 కోట్ల మేరకు ప్రయోజనం చేకూరింది.

జగనన్న విద్యాదీవెనలో.. జగనన్న విద్యాదీవెన పథకంలో గత నాలుగేళ్ల నుంచి ఇంత వరకూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా రూ.360.95 కోట్ల ప్రయోజనం చేకూరింది. 2019–20 ఆర్థిక సంవత్సరంలో 36,527 మంది విద్యార్థులకు రూ.95.78 కోట్లు, 2020–21లో 37,124 మందికి రూ.77.37 కోట్లు, 2021–22లో 38,677 మందికి రూ.105.67 కోట్లు, 2022–23లో 33,655 మంది విద్యార్థులకు రూ.81.53 కోట్ల లబ్ధి అందింది.

వసతి దీవెనలో.. జగనన్న వసతి దీవెన పథకంలో గత నాలుగు సంవత్సరాల్లో ఏలూరు జిల్లా వ్యాప్తంగా రూ.142.96 కోట్ల మేరకు ప్రయోజనం చేకూరింది. 2019–20లో 36,580 మందికి రూ.36.86 కోట్లు, 2020–21లో 37,750 మందికి రూ.35.76 కోట్లు, 2021–22లో 36,350 మందికి రూ.34.76 కోట్లు, 2022–23లో 32,316 మందికి రూ.30.96 కోట్ల లబ్ధి చేకూరింది.



జగనన్న వసతి దీవెన పథకంలో చెక్కును అందిస్తున్న దృశ్యం(ఫైల్)

జగనన్న విద్యాదీవెన			జగనన్న వసతి దీవెన		
సంవత్సరం	విద్యార్థులు	లబ్ధి (రూ.కోట్లలో)	సంవత్సరం	విద్యార్థులు	లబ్ధి (రూ.కోట్లలో)
2019–20	36,527	95.78	2019–20	36,580	36.86
2020–21	37,148	77.97	2020–21	37,750	35.76
2021–22	38,677	105.67	2021–22	36,350	34.76
2022–23	33,655	81.53	2022–23	32,316	30.96
మొత్తం లబ్ధి		360.97			142.96

ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది



జగనన్న వసతి దీవెన, విద్యా దీవెనల పథకాలు మాకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా కాలేజీ ఫీజులు చెల్లించేందుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. దీంతో మా చదువులు సాఫీగా సాగుతున్నాయి. మాలాంటి పేద విద్యార్థుల చదువులు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉంది.

– కె.అరవింద్, ఇంజినీరింగ్ విద్యార్థి, ఏలూరు

నా కల నెరవేరింది



ఇంజనీర్ కావాలనే నా చిన్ననాటి కల నెరవేరింది. పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందిస్తుండటంతో మా కుటుంబానికి ఎలాంటి సమస్య లేదు. నా చదువు సాఫీగా సాగిపోతుంది. ఇదంతా జగనన్న ప్రవేశ పెట్టిన విద్యా, వసతి దీవెన పథకాల వల్లే సాధ్యం.

– ఎస్.మాధవ్, ఇంజినీరింగ్ విద్యార్థి, ఏలూరు

ఉన్నత చదువులకు తోడ్పాటు



జిల్లాలోని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు జగన్న విద్యా, వసతి దీవెనలు దోహదం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా సహకారం అందిస్తున్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 28న నిధులను సీఎం వైఎస్ జగన్ విడుదల చేయనున్నారు.

– వి.జయప్రకాష్, జేడీ, సాంఘిక సంక్షేమ శాఖ, ఏలూరు

ఇడా చైర్మన్‌గా బొద్దాని శ్రీనివాస్



బొద్దాని శ్రీనివాస్

ఏలూరు టౌన్: ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా బొద్దాని శ్రీనివాస్ నియమితులయ్యారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని సారథ్యంలో ప్రస్తుతం బొద్దాని శ్రీనివాస్ వైఎస్సార్‌సీపీ ఏలూరు నగర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా తాజాగా ఇడా చైర్మన్‌గా నియమితులవడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేస్తూ పార్టీ విజయానికి విశేష కృషి చేస్తున్నారు. ఇంతవరకు ఇడా చైర్‌పర్సన్‌గా మధ్యాహ్నపు ఈశ్వరి పనిచేయగా ఇటీవల పదవీ కాలం ముగియడంతో బొద్దాని శ్రీనివాస్‌కు పదవిని కేటాయించారు.

లేబర్ సెస్ వెంటనే జమచేయాలి

ఏలూరు(మెట్రో): భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం కింద జిల్లా సమన్వయ కమిటీ సమావేశం డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు భవన ఇతర నిర్మాణాల మీద 1 శాతం లేబర్ సెస్ చెల్లించాలన్నారు. ఈ సెస్‌ను భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు జమ చేయాలన్నారు. మున్సిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లు, పట్టణ అభివృద్ధి సంస్థలు, గ్రామ పంచాయతీలు సెస్‌ను ప్లాన్ అప్రూవల్ సమయంలో వసూలు చేసి సంక్షేమ బోర్డుకు జమ చేయాలన్నారు.

న్యూస్‌రీల్

ఏపీలో క్రీడలకు ప్రోత్సాహం భేష్



ఎంపీ కోటగిరి శ్రీధర్ నివాసంలో ఎంపీతో మాజీ క్రికెటర్ అంబటి రాయుడు

దెందులూరు: ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం బాగుందని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు నిధుల కేటాయింపు, క్రీడల అభివృద్ధిపై చూపుతున్న ఆసక్తి సంతోషదాయకమని చెప్పారు. మంగళవారం ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ నివాసంలో ఆయనను కలిసిన రాయుడు మీడియాతో మాట్లాడారు. యువత భాగస్వామ్యం, ఆసక్తి, ప్రణాళిక, నిరంతర సాధనతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఈ సందర్భంగా చెప్పారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వరం

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): పెద్ద జబ్బులకు సైతం పైసా ఖర్చులేకుండా వైద్య సేవలను అందించడంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఆపన్నహస్తం అందిస్తుందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు కలెక్టర్ మంగళవారం కొత్త కార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 6,33,227 లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి అయ్యే వ్యయాన్ని ఏడాదికి ఒక కుటుంబానికి రూ. 5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిందన్నారు. 3,257 వ్యాధులకు చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టిందని చెప్పారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



వేల్పుచర్ల హైస్కూల్‌లో పోలింగ్ బూత్‌లు పరిశీలిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ముసునూరు: ఓటర్లు తమ ఓటు హక్కు సక్రమంగా, ప్రశాంతంగా వినియోగించుకునేలా పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లపై బీఎల్వోలు యుద్ధ ప్రాతికన చర్యలు తీసుకోవాలని ఎస్పీ మేరీ ప్రశాంతి సూచించారు. మండలంలోని వేల్పుచర్ల హైస్కూల్లో 103, 104 పోలింగ్ కేంద్రాలను మంగళవారం సాయంత్రం ఆమె పరిశీలించారు. ఓటర్లకు అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

నేడు కాంతికిరణ్‌కు సీఎం సన్మానం



కాంతికిరణ్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన మైరాల కాంతి కిరణ్‌కు నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం జరగనుంది. వివిధ లలిత కళల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచి ఆయా రంగాలకు విశేష సేవలందిస్తున్న క్రిస్టియన్ మైనార్టీల్లోని ప్రతిభావంతులను ఏపీ క్రిస్టియన్(మైనార్టీ) ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గతంలో ప్రతిభావంతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రతిభావంతులను గుర్తించి వారిని ఈ నెల 20న విజయవాడలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సన్మానించనున్నారు.

విద్యుదాఘాతానికి షిఫ్ట్ ఆపరేటర్ మృతి

లింగపాలెం: విద్యుత్ స్తంభం ఎక్కి పని చేస్తుండగా షాక్‌కు గురై సబ్‌స్టేషన్‌లో పనిచేసే షిఫ్ట్ ఆపరేటర్ మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భోగోలు గ్రామానికి చెందిన సాతునూరి శాంతికిషోర్ (35) గత పది సంవత్సరాలుగా ఆసన్నగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం భోగోలులో విద్యుత్ స్తంభం ఎక్కి కరెంట్ పని చేస్తుండగా షాక్‌కు గురై కింద పడ్డాడు. దీంతో చికిత్స నిమిత్తం వెంటనే ఏలూరు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కిషోర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కిటకిటలాడిన కైకరం షష్ఠి తిరునాళ్ల



నాగమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు



తిరునాళ్ల నాగమ్మ తల్లి దర్శనం కోసం క్యూలో నిల్చున్న భక్తులు

ఉంగుటూరు: కైకరంలో నిర్వహిస్తున్న షష్ఠి తిరునాళ్లకు రెండో రోజు మంగళవారం భక్తులు పోటెత్తారు. ఇక్కడ వెలిసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో షష్ఠి ప్రాంగణం కిటకిటలాడింది. స్వామివారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జెయింట్‌వీల్, రంగులరాట్నంలతో పాటు అలంకరణ వస్తువులు, గృహోపకరణ సామగ్రి దుకాణాలు, తినుబండారాల దుకాణాలు రద్దీగా కనిపించాయి. జెడ్పీ సీఈఓ రవికుమార్ నాగేంద్ర తల్లి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. సీఐ సుభాష్ ఆధ్వర్యంలో ఎస్సై మణికుమార్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి స్వచ్ఛందంగా వచ్చిన కొందరు వలంటీర్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పుప్పాల గోపి, శానం బాబ్జి, యెగ్గిన వెంకయ్యనాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా శ్రీవారి తిరువీధి సేవ



క్షేత్ర పురవీధుల్లో తొళక్క వాహనంపై ఉభయ దేవేరులు, గోదాదేవితో ఊరేగుతున్న శ్రీవారు

ద్వారకాతిరుమల: చినవెంకన్న క్షేత్రంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలు శ్రీవారి వైభవాన్ని చాటుతున్నాయి. నిత్యం ఉదయం వేళ స్వామివారు ఉభయ దేవేరులు, గోదాదేవితో కలసి క్షేత్ర పురవీధుల్లో తొళక్క వాహనంపై అట్టహాసంగా ఊరేగుతున్నారు. దీనిలో భాగంగా మంగళవారం నిర్వహించిన గ్రామోత్సవం భక్తులకు నేత్రపర్వమైంది. ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్లు, గోదాదేవి ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి అర్చకులు విశేష పుష్పాలంకారాలు చేశారు. ఆ తరువాత ప్రత్యేక పూజలు జరిపి, హారతులిచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల నడుమ శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదుగా క్షేత్ర పురవీధులకు పయనమైంది. అశ్వ, గజ సేవల నడుమ స్వామివారి తిరువీధిసేవ అట్టహాసంగా సాగింది. గ్రామోత్సవం అనంతరం ఆలయం వద్ద ధనుర్మాస మండపంలో స్వామి, అమ్మవార్లకు అర్చకులు, పండితులు విశేష పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

నేడు క్విజ్ పోటీలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బుధవారం క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పీ.శ్యామ్ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఈదర సుబ్బమ్మదేవి నగర పాలక ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పాఠశాల స్థాయిలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో మొదటి 36 స్థానాలు పొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. జిల్లా స్థాయి విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.7,500, ద్వితీయ బహుమతిగా రూ.6 వేలు, తృతీయ బహుమతిగా రూ.4500 అందిస్తామన్నారు. గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. పోస్టర్ ప్రజంటేషన్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారని చెప్పారు .

దెందులూరు సర్పంచ్ చెక్ పవర్ రద్దు

దెందులూరు: దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ పంచాయతీ చెక్‌పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. దెందులూరుకు చెందిన శేఖర్ పంచాయతీలో కోటి రూపాయలకు పైగా నిధులు దుర్వినియోగం జరగాయని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించగా డీఎల్‌పీఓ, డీపీఓ రికార్డులు పరిశీలించి బ్యాంక్ అకౌంట్లు తనిఖీ చేశారు. దెందులూరు పంచాయతీలో సర్పంచ్ ఏసమ్మ, అప్పటి గ్రామ కార్యదర్శి యోహోషువా రూ. 1.09 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని నివేదికను కలెక్టర్‌కు అందచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పంచాయతీ అధికారి సర్పంచ్ ఏసమ్మ చెక్ పవర్‌ను రద్దు చేశారు. దెందులూరు పంచాయతీ విస్తరణాధికారికి చెక్‌పవర్‌ను ఇస్తూ ఆదేశాలు ఇచ్చారు. న్యాయమే గెలిచిందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు అన్నారు. మంగళవారం దెందులూరులో వారు మాట్లాడుతూ దుర్వినియోగమైన పంచాయతీ నిధులను సర్పంచ్, కార్యదర్శి నుంచి వసూలు చేయకపోతే ఎమ్మెల్యేకు, జిల్లా అధికారులకు తెలియజేస్తామన్నారు.

ధాన్యం నిల్వ.. చేద్దాం ఇలా..





మెట్ట ప్రాంతంలో మాసూళ్లు పూర్తయ్యి ఆరబెట్టిన ధాన్యాన్ని బస్తాలకు ఎత్తుతున్న రైతులు, (ఇన్‌సెట్‌లో) పీజీ బుజ్జిబాబు, ఇన్‌చార్జ్ ఏడీ, వ్యవసాయ శాఖ

చింతలపూడి: పూర్వ పశ్చిమగోదావరి జిల్లాలో ప్రస్తుతం ఖరీఫ్ మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అలాగే కోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమశాతం తగ్గించుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. అలాగే ధాన్యాన్ని నిల్వ చేసేందుకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పది నుంచి ఇరవై శాతం నష్టపోయే ప్రమాదం ఉందని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటను భద్రపరుచుకోడం రైతులకు సవాల్ లాంటిది. ఉమ్మడి పశ్చిమ, ఏలూరు జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్‌లలో కలిపి సుమారు 11 లక్షల ఎకరాల్లో రైతులు ఏటా వరి సేద్యం చేస్తున్నారు. ఏటా 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. ఈ నేపథ్యంలో ధాన్యం నిల్వ చేసుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను చింతలపూడి వ్యవసాయ శాఖ ఏడీ పీజీ బుజ్జిబాబు రైతులకు సూచించారు.

కీటకాలతో అధిక నష్టం

ధాన్యం నూర్చిన తరువాత ఇంటి అవసరాలు, విత్తనాలకు కలిపి సుమారు ఏడాదికి పైగా భద్రపరచాల్సి ఉంటుంది. దీంతో ధాన్యం రంగు, రుచి తగ్గుతుంది. సాధారణంగా వరి కోతల సమయంలో ధాన్యంలో 20 శాతం తేమ ఉంటుంది. కోసిన తరువాత వరి పనలను ఆరబెట్టడం వల్ల 4 నుంచి 6 శాతం తేమ తగ్గవచ్చు. ధాన్యంలో 14 శాతానికి మించి తేమ ఉంటే బూజు పట్టే అవకాశాలు ఉంటాయి. తడిసిన ధాన్యం అయితే ఆరుబయట బాగా ఆరబెట్టుకోవాలి. నిల్వ చేసే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే కీటకాలు ఆశించి నష్టం కలుగజేస్తాయి. అంతేకాక ఎలుకలు ధాన్యాన్ని తినడమే కాక, వాటి విసర్జనలతో కలుషితమయ్యే ప్రమాదం ఉంది. నిల్వ ఉంచిన ధాన్యాన్ని నష్టపరిచే కీటకాలు, నివారణ పద్ధతులను ఏడీఏ వివరించారు.

ముక్క పురుగు

పంట కోయడానికి ముందు నుంచే ముక్క పురుగు నష్టాన్ని కలిగిస్తుంది. బియ్యంలో తెల్లని పురుగులుగా కనిపించేవి లార్వా దశలో ఉన్న ఈ పురుగులే. తల్లి కీటకం వడ్ల గింజకు చిన్న రంధ్రం చేసి అందులో గుడ్లు పెట్టి తన నోటి నుండి వెలువడే కొవ్వు పదార్థంతో రంధ్రాన్ని మూసి వేస్తుంది. లార్వా ప్రౌఢ దశలోని ముక్క పురుగు గింజ లోపల బియ్యం తింటూ నష్టం కలిగిస్తుంది.

వడ్ల చిలుక : ధాన్యానికి వడ్ల చిలుక ఆశిస్తే దాన్యం చెడు వాసన వస్తుంది. తల్లి కీటకం వడ్ల గింజలపై గుంపులుగా చేరి గుడ్లు పెడుతుంది. గుడ్లు పగిలి లార్వా గింజ లోపలికి తొలుచుకుని పోయి బియ్యపు గింజను తింటుంది. అనంతరం ప్యూపా దశ చేరక ముందే పైపొట్టులో చిన్న రంధ్రం చేస్తుంది. ప్రౌఢ దశకు చేరిన తరువాత ఆ రంధ్రం ద్వార వడ్ల చిలుక బయటికి వస్తుంది. ఇది వడ్ల మూటలు, గిడ్డంగులపై కనిపిస్తుంది.

నుసి పురుగు : దీనినే పుచ్చ పురుగు లేదా పెంకు పురుగు అంటారు. ఇది గొట్టపు ఆకారంలో చాలా చిన్నదిగా 3 మి.మీ పొడవు ఉంటుంది. ప్రౌఢ కీటకం ధాన్యం గింజలకు నష్టం కలిగిస్తుంది. ఇది ప్రారంభ దశలో చెత్తను, ఆ తరువాత గింజపై పొరను, ఆ తర్వాత లోపలి బియ్యపు గింజను తిని తీవ్ర నష్టం కలిగిస్తుంది.

ధాన్యం నిల్వ చేసే పద్ధతులివే..

రైతులు తక్కువ ధాన్యం నిల్వ చేసుకోవాలంటే వెదురు గాదెలు, సిమెంటు గాదెలు లోహపు గాదెల ద్వారా నిల్వ చేసుకోవచ్చు. ఎక్కువ మొత్తంలో ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలనుకుంటే గోదాములు లేదా గిడ్డంగులను సిమెంటు కాంక్రీట్‌తో నిర్మించుకుంటే పూర్తి రక్షణ ఉంటుంది. ముఖ్యంగా కీటకాలు, తేమ, వర్షపు నీరు లోనికి పోకుండ జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలుక కన్నాలు ఉంటే గాజు ముక్కలు, సిమెంటుతో పూడ్చి వేయాలి. ధాన్యం నిల్వలో కొత్త గోనె సంచులు ఉపయోగించాలి. గోనె సంచుల పైన, లోపల మలాథియాన్ లేదా ఎండో సల్ఫాన్ ద్రావణం పిచికారీ చేయాలి. మరునాడు సంచులను ఎండలో పెట్టాలి.

ఎలుకల నివారణకు చర్యలు

ధాన్యం గిడ్డంగి చుట్టూ చెత్త లేకుండా రోజూ శుభ్రం చేస్తుండాలి. వివిధ రకాలైన బోనులు, బుట్టలను ఉపయోగించి ఎలుకలను నిర్మూలించాలి. గిడ్డంగి తలుపుల క్రింది భాగాలకు జింక్ రేకులు అమర్చాలి. రంధ్రాలకు వైర్ మెస్ మూతలు అమర్చాలి. ఇటువంటి జాగ్రత్తలు పాటిస్తే ఎక్కువ రోజులు ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవచ్చు.

ఘనంగా సెమీ క్రిస్మస్



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి తదితరులు

భీమవరం: ఏసుక్రీస్తు ప్రేమ, దయ ప్రజలందరి జీవితాలకు మార్గదర్శకమని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం స్థానిక విష్ణు కాలేజీ మినీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత విద్యార్థుల ప్రార్థన గీతాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాస్టర్లతో కలిసి కలెక్టర్ పి.ప్రశాంతి క్రిస్మస్ కేకును కట్ చేశారు. కలెక్టర్ మాటాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, అనురాగాలు, ప్రజల జీవన శైలిని మార్చేశాయని చెప్పారు. క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా క్రైస్తవులు మెలగడం సంతోషదాయకమన్నారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా ఏసుక్రీస్తు నిలిచారని భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.కృపావరం, ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం

ఏలూరు టౌన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ విభాగాల ఏలూరు జిల్లా కమిటీలను ప్రకటించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.



ఏలూరు జిల్లా బీసీ కమిటీ

జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడిగా ఘంటా ప్రసాదరావు(దెందులూరు), ఉపాధ్యక్షులుగా కరణం చినవెంకటరమణ(ఉంగుటూరు), కట్టా మహేష్ (కైకలూరు), జిల్లా ప్రధాన కార్యదర్శులుగా మేకల రాజు(చింతలపూడి), గనుబోయిన శ్రీను (ఉంగుటూరు), పరసా చిన్నారావు (నూజివీడు), ముంగర కొండలరావు(దెందులూరు), వీరంకి వెంకటేశ్వరరావు (పోలవరం), పారిపిరెడ్డి నాగేశ్వరరావు (ఏలూరు), నీలపాల వెంకటేశ్వరరావు (కైకలూరు), జిల్లా సెక్రటరీలుగా వీరు శ్రీను, చెంచం రాజు (చింతలపూడి), నందివాడ కొండయ్య, నక్కా బాబి(ఉంగుటూరు), కూరాకుల రామకృష్ణ, దండిబోయిన రవి(నూజివీడు), బోయిన ఏసుబాబు, టేకు కొండలరావు(దెందులూరు), పప్పల రామచంద్రరావు, అమిరేసు చింతాలు(పోలవరం), బత్తిన మస్తానరావు, పసుమర్తి యుగంధర్‌ప్రసాద్(ఏలూరు), ముంగర గోపాలకృష్ణ, ఆగస్తి ఆదివిష్ణు (కైకలూరు), జాయింట్ సెక్రటరీలు చలమల రాజేష్, చింతపల్లి దుర్గారావు(చింతలపూడి), డోకల శ్రీనివాసరావు, కోరాడ శివ(ఉంగుటూరు), గూడపల్లి నాగమురళీ, సాయిల పంగిడియ్య(నూజివీడు), వేమన నాగరాజు, మరీదు బాలస్వామి(దెందులూరు), నిమ్మల ప్రసాద్, చింతపల్లి వీరభద్రం, అనుపోశు మురళీ మోహన్, ముమ్మిడి శివనాగ సత్యనారాయణ, దత్తి కొండలరావు(పోలవరం), కోల్లాటి శ్రీను, పామర్తి సత్యనారాయణ (కైకలూరు), సుల్తానా, ప్రత్తిపాటి రామకృష్ణ (ఏలూరు).

క్రిస్టియన్ మైనారిటీ సెల్ కమిటీ

జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పిల్లా చరణ్(నూజివీడు), ఉపాధ్యక్షులుగా బీరపోగు యోహాన్ (ఏలూరు), పీటీ రాజు (దెందులూరు), ప్రధాన కార్యదర్శులుగా వేంపాటి స్టాన్లీ (ఏలూరు), కేటీ ప్రభాకరరావు(నూజివీడు), బూరుగు ప్రేమ్‌కుమార్(పోలవరం), కాటూరి ఏలియా (చింతలపూడి), ఇంజేటి జే జూనియర్(ఉంగుటూరు), గరికిముక్కు జాన్ విక్టర్ (కైకలూరు), పళ్ళెం శ్యాం తంబి (దెందులూరు), జిల్లా సెక్రటరీలుగా బోడా శాంసన్, కొంగలాటి సునీల్ ప్రేమ్‌కుమార్ (ఏలూరు), కుక్కమళ్ళ జాషువా, కాళి సురేష్ బాబు(నూజివీడు), గొ్రటు పాట్రిక్ పాల్, సోమాల శ్యామ్‌సుందర్ (కైకలూరు), పులుగుమాటి జాన్ డేవిడ్, బర్రె రవిబాబు (పోలవరం), గుణ్ణం డేవిడ్, నిమ్మగడ్డ చంద్రకుమార్(దెందులూరు), పండు జగదీష్, వెంపా ఐజాక్‌ప్రసాద్(చింతలపూడి), సరిపల్లి త్యాగరాజు, అడ్డాల రమేష్(ఉంగుటూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలు నాతా ప్రేమ్‌కుమార్(ఏలూరు), గుబ్బల విజయ్‌బాబు(పోలవరం), తలారి జీవరత్నం, దొండపాటి కిషోర్(నూజివీడు), చిన్నం అనిల్ కుమార్, కంచెర్ల విల్సన్(ఉంగుటూరు), కొవ్వాడ శేఖర్, పానెం కిరణ్(కైకలూరు), గాడిద గోపాలకృష్ణ, రాయకూరి ప్రకాష్(పోలవరం), దూడ సురేష్ చంద్రశేఖర్, కాపుదాసి ప్రభాకర్, దొడ్డ స్వర్ణలత (చింతలపూడి).

మహిళా విభాగ కమిటీ

జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలిగా వందనపు సాయిబాల పద్మ (చింతలపూడి), ఉపాధ్యక్షులుగా భీమవరపు హేమసుందరి(ఏలూరు), కందాడి వసంతలక్ష్మి(దెందులూరు), జిల్లా ప్రధాన కార్యదర్శులుగా గుత్తుల బాల త్రిపుర సుందరి(ఏలూరు), ఇంజేటి నీలిమ(ఉంగుటూరు), పెట్ల సుబ్బలక్ష్మి(దెందులూరు), మందలపూడి జమునారాణి(చింతలపూడి), ఉలిసి వసంతకుమారి(కైకలూరు), నిడదవోలు రాజ్యలక్ష్మి (పోలవరం), జిల్లా సెక్రటరీలు గుడిమెళ్ళ లక్ష్మి, కంచెర్ల వాణి(నూజివీడు), మండా జయలక్ష్మి, దానికొండ వెంకట జ్యోతి(ఉంగుటూరు), తిప్పాని మణి, కోలా స్వర్ణలత, కూనపురాజు తులసివర్మ(ఏలూరు), నెరుసు మాధవి, సైదు ఏసుమణి(దెందులూరు), కనమటరెడ్డి సుభద్రలక్ష్మికుమారి, చనమాల సునీత(చింతలపూడి), కోశా పోశమ్మ, యాలమల శ్రీదేవి(పోలవరం), తిరుమలశెట్టి జ్యోతి, దుట్టా మణి(కై కలూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలుగా గూడేపల్లి రాజ్యలక్ష్మి, బిలుగూరి రాణి(నూజివీడు), కొడవల ఉమాపార్వతి, బేతపూడి రౌతమ్మ(ఉంగుటూరు), భోగిశెట్టి పార్వతి, గుజ్జల రోజా, రజని(ఏలూరు), చల్లా రమాదేవి (దెందులూరు), బోలం వెంకటలక్ష్మి, కాకర్ల ధనలక్ష్మి, బొడ్డు వెంకటలక్ష్మి (చింతలపూడి), సాక జసింత, జన్న చంద్రావతి (కై కలూరు), ఉమ్మడి వెంకటలక్ష్మి, వేల్పుల తిరుపతమ్మ, పద్దం రుక్మిణి, చిలకా సుగుణ (పోలవరం).

సాంస్కృతిక విభాగ కమిటీ

జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడిగా మారిశెట్టి ఎస్ఎస్‌వీజీజే కృష్ణమూర్తి(ఉంగుటూరు), ఉపాధ్యక్షులుగా గారపాటి రమాదేవి(దెందులూరు), యాగాటి లక్ష్మినారాయణ (ఏలూరు), జిల్లా ప్రధాన కార్యదర్శులుగా కారేటి గోవిందరాజు (కైకలూరు), సంకు సురేష్ (ఏలూరు), మొదల వెంకటేశ్వరరావు (ఉంగుటూరు), కోడూరి ఆనంద్(పోలవరం), చలారి వెంకట్రామయ్య(నూజివీడు), నాడు అశోక్(చింతలపూడి), జిల్లా సెక్రటరీలుగా మొగుళ్లూరి బాబురావు, తలారి వెంకటస్వామి(కైకలూరు), బండారు రమేష్ నాయుడు (ఏలూరు), కోటిపల్లి నాగేశ్వరరావు, చోడవరపు నారాయణరావు(ఉంగుటూరు), వంకా రామకృష్ణ, మడకం రామారావు (పోలవరం), రాపూరి రమేష్, అందుగుల నరేంద్ర (నూజివీడు), షేక్ అమీర్, పూలపాకల యుగంధర్(చింతలపూడి), జిల్లా జాయింట్ సెక్రటరీలుగా వీఎస్‌వీ ప్రసాద్(కై కలూరు), తాళ్ళూరి రమ్యశ్రీ, వర్రె శ్రీనివాసరావు(ఏలూరు), కావళ్ళ వెంకటేశ్వరరావు, వర్ధినీడి సత్యసాయి వెంకటేశ్వరరావు (ఉంగుటూరు), బొబ్బర్ల సురేష్, పెన్మెత్స కమలాకర్, మణికళ్ళ రమేష్(నూజివీడు), తమ్మన వెంకట నాగరాజు(కైకలూరు), నూతంగి జయప్రకాష్(పోలవరం), నంబూరి విక్రమ్ కుమార్, మేకల డేనియల్ రాజు (చింతలపూడి)

ముస్లిం మైనార్టీ విభాగ కమిటీ

ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ రాజా అహ్మద్ (ఏలూరు), ఉపాధ్యక్షులుగా షేక్ సయ్యద్ బాజీ (పోలవరం), హాజీ (చింతలపూడి), జిల్లా ప్రధాన కార్యదర్శులుగా షేక్ అల్లాభక్షు (నూజివీడు), షేక్ సత్తార్ (ఏలూరు), షేక్ గఫూర్ (చింతలపూడి), షేక్ నసీమ్ (పోలవరం), ఎండీ జానీబాబు (ఉంగుటూరు), షేక్ రఫీ (కైకలూరు), తాతా సాహెబ్ (దెందులూరు), జిల్లా సెక్రటరీలుగా మహబూబ్ సుభానీ, షేక్ అఫీయాజ్ ఫయాజుద్దీన్(నూజివీడు), షేక్ బడేసాహెబ్, ఎండీ అస్లాం (ఏలూరు), షేక్ యాకుబ్‌వల్లీ, పటాస్ పర్వేస్ (చింతలపూడి), షేక్ మహబూబ్ జానీ, షేక్ షాహిద్ (పోలవరం), షేక్ మస్తాన్ వలీ, షేక్ సుభానీ (ఉంగుటూరు), మహ్మద్ హఫీజ్, షేక్ అల్లాభక్షు (కై కలూరు), షేక్ సుభానీ, షేక్ కరీముల్లా, షేక్ కిద్వాయ్‌ఖాన్ (దెందులూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలుగా షేక్ రసూల్, షేక్ కాలేషా(నూజివీడు), షేక్ దావూద్‌మొహిద్దీన్, అమీనా అన్సార్(ఏలూరు), షేక్ ఖాదర్‌వలీ, షేక్ జిలానీ(చింతలపూడి), షేక్ అజీజ్, షేక్ రహీమ్, షేక్ అహ్మద్‌బాజీ(పోలవరం), షేక్ మహ్మద్ కాలేషా, షేక్ బాషా(ఉంగుటూరు), షేక్ ఖాజీ, షేక్ ముస్సా(కైకలూరు), షేక్ హుస్సేన్ (దెందులూరు)

పంచాయతీరాజ్ విభాగ కమిటీ

ఏలూరు జిల్లా పంచాయితీరాజ్ విభాగం అధ్యక్షుడిగా పుప్పాల గోపిదుర్గ రాజేంద్ర ప్రసాద్(ఉంగుటూరు), జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరపు సురేష్(నూజివీడు), దాసరి వేణు(పోలవరం), జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పోతునూరి ఉమామహేశ్వరరావు(ఉంగుటూరు), గెళ్ళా వెంకటరమణ(చింతలపూడి), అల్లూరి రామ్మోహనరావు(పోలవరం), కడగల నాగేశ్వరరావు(ఏలూరు), చెరుకువాడ బలరామరాజు(కైకలూరు), యాళ్ళ భూషణరాజు(దెందులూరు), కంచెర్ల లవకుమార్(నూజివీడు), జిల్లా సెక్రటరీలుగా అడపా శ్రీనివాసరావు, ఈపూరి రాంబాబు(ఉంగుటూరు), దేవరపల్లి రామ్మోహనరావు, కోటా వెంకటేష్ (చింతలపూడి), బిరుదుగడ్డ ప్రేమ్ కుమార్, దేవరపల్లి సీతారామయ్య(పోలవరం), కొండా జ్ఞానేష్, లింగాల సుందర్‌సింగ్ (ఏలూరు), చైతం వేణుగోపాల్, తాళం పరశురామయ్య(నూజివీడు), గండికోట ఏసుబాబు, నవ్వుల కోటేశ్వరరావు(కై కలూరు), రాచూరి బాలస్వామి, మొటపర్తి రాంబాబు(దెందులూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలుగా మిడతాని నాగేశ్వరరావు, గుడివాడ సీతారామాంజనేయులు(ఉంగుటూరు), గాయం మహేశ్వరి, ఏనుగంటి రాజేష్(చింతలపూడి), కుంచలపాటి శ్రీనివాస్, దాపర్తి శ్రీనివాస్(పోలవరం), తుమ్మల రామేశ్వరశర్మ, నాగులవల్లి శివ(ఏలూరు), వరికూటి వెంకటకుమార్, రాయవరపు ప్రసాద్ (నూజివీడు), బోణం శేషగిరి, గురజాల వేణు (కై కలూరు), గొల్లా వీరాస్వామి, కోట గోవర్ధన్ (దెందులూరు).

ప్రచార విభాగ కమిటీ

ఏలూరు జిల్లా ప్రచార విభాగ కమిటీ అధ్యక్షుడిగా పోల్నాటి శ్రీనివాస్‌బాబు (చింతలపూడి), ఉపాధ్యక్షులుగా మోర్త రంగారావు (ఏలూరు), చల్లా రమాదేవి (దెందులూరు), ప్రధాన కార్యదర్శులుగా గేదెల సూర్యప్రకాష్, కోలా భాస్కరరావు(ఏలూరు), ఏడే వెంకటేశ్వరరావు(కై కలూరు), పాము మణిసింగ్(ఉంగుటూరు), గొలుగూరి సుబ్బారెడ్డి(పోలవరం), మహ్మద్ ఇర్ఫాన్(నూజివీడు), సప్పా మురళీ(దెందులూరు), మల్లెల సూర్యం(చింతలపూడి), జిల్లా సెక్రటరీలుగా అత్తులూరి ఉదయేశ్వరరావు, అట్టాడ రామకృష్ణ(ఏలూరు), పాకల పద్మజ, మహదేవ విజయ్‌బాబు(కై కలూరు), దండురాజు కుమార్రాజు, గొట్టుముక్కల విశ్వనాథరాజు(ఉంగుటూరు), చేకూరి నవీన్‌వర్మ, పులపాకుల రాంబాబు(పోలవరం), ఆరేపల్లి రాఘవులు, షేక్ సమీర్(నూజివీడు), దాసరి జ్యోతి, ములకల రామకృష్ణ(దెందులూరు), గోల్కొండ సురేష్, బుళ్ళా దాస్(చింతలపూడి), జిల్లా జాయింట్ సెక్రటరీలుగా కొత్తపల్లి రాజేష్, రంభా రాజా(ఏలూరు), గండి రాజారావు, సాక్షి సాయిబాబు(కై కలూరు), కాటి కిరణ్‌కుమార్, పొనుకుమాటి బాబ్జి(ఉంగుటూరు), గంటా పవన్‌కుమార్, కనుమూరి విజయకుమార్‌రాజు, కప్పు వెంకటేశ్వర్లు(పోలవరం), షేక్ చాంద్, అబ్బుదాసరి రాజేష్(నూజివీడు), బలే బలరామయ్య(దెందులూరు), నాగరాజు, మానుకొండ మనోజ్ (చింతలపూడి)

రైతు విభాగ కమిటీ

రైతు విభాగ కమిటీ అధ్యక్షుడిగా వాసిరెడ్డి మధుసూదనరావు(పోలవరం), ఉపాధ్యక్షులుగా బొమ్మారెడ్డి రామచంద్రారెడ్డి(దెందులూరు), కేతిరెడ్డి విశ్వేశ్వరరావు(ఉంగుటూరు), ప్రధాన కార్యదర్శులుగా బర్మా సీతారామయ్య(నూజివీడు), గండికోట వెంకటేశ్వరరావు(కైకలూరు), బుద్దుల జలపాలరాయుడు(పోలవరం), మేడికొండ కొండయ్య(దెందులూరు), వంకిన వెంకటరత్నం (ఉంగుటూరు), రాయంకుల సత్యనారాయణ(చింతలపూడి), తుమ్మూరి శ్రీనివాసరెడ్డి(పోలవరం), సెక్రటరీలుగా దుల్లపూడి బాబురావు(పోలవరం), పైడిపాటి వెంకట సత్యనారాయణ, పరింకాయల వెంకటేశ్వరరావు(కై కలూరు), పోలిబోయిన శ్రీనివాస్(నూజివీడు), గోలి చంద్రశేఖరరెడ్డి(చింతలపూడి), గంగిరెడ్డి కృష్ణాంజనేయులు(దెందులూరు), బండిరెడ్డి కృష్ణమూర్తి(పోలవరం), ఇంటూరి పాపారావు చౌదరి(ఉంగుటూరు), మందపాటి మనోహర్‌బాబు(నూజివీడు), కానుపర్తి వేణుమాధవ్, చల్లగుళ్ళ రవిబాబు(చింతలపూడి), దాసరి నాగయ్య(దెందులూరు), చలమలశెట్టి బాబులు(ఉంగుటూరు), జాయింట్ సెక్రటరీలుగా అల్లు జోగారావు(ఉంగుటూరు), జలసుంత్రం కృష్ణమూర్తి(నూజివీడు), జాస్తి బాబు రాజేంద్రప్రసాద్(కైకలూరు), మిద్దే సత్యనారాయణ (నూజివీడు), యర్రాపు నాగేశ్వరరావు(దెందులూరు), తుమ్మూరి ప్రభాకర్‌రెడ్డి(చింతలపూడి), ఉప్పాల రాయుడు, బచ్చలకూర నాగేశ్వరరావు, ఆకుల దొరబాబు(పోలవరం), ఘంటా విశ్వేశ్వరరావు (దెందులూరు), కోరపర్లు కోటిరెడి,సురవరపు ప్రసాద్(పోలవరం), ఉమ్మడి రమేష్, దాసరి లక్ష్మీనారాయణ(దెందులూరు), మోక రామకృష్ణ(కైకలూరు)

జిల్లా ఎస్టీ సెల్ కమిటీ

ఎస్టీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా కొవ్వాసు నారాయణ (పోలవరం), ఉపాధ్యక్షులుగా బోడా బాలు (చింతలపూడి), దేవరకొండ నాగేశ్వరరావు (ఏలూరు), ప్రధాన కార్యదర్శులుగా జోగి దోవ పెద్దిరాజులు (కై కలూరు), దేవరకొండ దత్తు (చింతలపూడి), ఉయ్యాల సుబ్బారావు (ఏలూరు), బారోతు నాగ వెంకటేశ్వరరావు(నూజివీడు), పూనెం కన్నయ్య(పోలవరం), సెక్రటరీలుగా బానావతు వీరబాబు, చిప్పాడి కనకయ్య (కై కలూరు), జగన్నాధం బుజ్జి, బానోతు సత్యవరప్రసాద్(చింతలపూడి), కుంచేటి ఏలేశ్వరరావు, చింతా దుర్గారెడ్డి (ఏలూరు), దారావత్తు గిరిష్ నాయక్, ముక్కర్తి శ్రీనివాస్ (నూజివీడు), ధనబోయిన వెంకటేశ్వరరావు, మొడియం బాబురావు(పోలవరం), జాయింట్ సెక్రటరీలుగా కందుల శ్రీను, కుంభా నాగరాజు (కైకలూరు), మేడి రాంబాబు, చలమచర్ల వెంకటేష్ (చింతలపూడి), ఉయ్యాల వెంకటరమణమ్మ(ఏలూరు), దల్లి రాజబాబు, భూక్యా మురళీ నాయక్ (నూజివీడు), సున్నం గంగాజలం, మడకం కళ్యాణి, కుంజా బుజ్జి(పోలవరం)

స్టూడెంట్ విభాగ కమిటీ

ఏలూరు జిల్లా స్టూడెంట్ విభాగ కమిటీ అధ్యక్షులు ఇరదల రామకృష్ణ విహారీ (ఏలూరు), జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి రవితేజ (దెందులూరు), వనమాల అనిల్ (నూజివీడు), జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏలూరు అంజి (ఏలూరు), పటాన్ మసూసా (చింతలపూడి), నంబూరి తారాచంద్ (ఉంగుటూరు), కూసంపూడి యశ్వంత్ వర్మ (కై కలూరు), కందెల్లి శివ (పోలవరం), వెన్నకూటి సుందరం (దెందులూరు), హరికృష్ణ నాయక్ (నూజివీడు), జిల్లా సెక్రటరీలు వీరంకి సాయి, గారపాటి సుమంత్ (ఏలూరు), గుణ్ణం ఫణి, తాత సత్యప్రకాష్ (చింతలపూడి), దండు శివప్రసాదరాజు, ఏడిచర్ల కుమార్‌బాబు (ఉంగుటూరు), అఖిల్ రాజ్ మాడెం, జంపన శ్రీనాథ సాయిదుర్గ రాజు (కై కలూరు), బుర్రి వెంకటేశ్వరరావు, దారావత్తు అవినాష్ నాయక్ (పోలవరం), సుద్దనూరి అశోక్ బాబు, చల్లారి హేమంత్ (దెందులూరు), మేసుపాము దాసు, బెజవాడ వంశీ (నూజివీడు), జిల్లా జాయింట్ సెక్రటరీలు కోశర్ల పాల్, కంచుమర్తి రమ్యకృష్ణ (ఏలూరు), తాతనాటి వెంకటయాదవ్, షేక్ రబ్బానీ (చింతలపూడి), పులపాక వెంకట దుర్గారావు, మానుకొండ ఆనంద్ (ఉంగుటూరు), కారేటి వరప్రసాద్, కడియం కిషోర్ (కై కలూరు), ఓబినేని సాయిమనోజ్, పుట్టి సుధీర్ బాబు, మెగమటం మంగరాజు (పోలవరం), గొన్నూరు సూరారెడ్డి (దెందులూరు), దేవరకొండ శంకర్, కాటూరి ప్రదీప్ (నూజివీడు).

జిల్లా ఎస్సీ సెల్ కమిటీ

ఏలూరు జిల్లా ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా తేరా ఆనంద్ (దెందులూరు), ఉపాధ్యక్షులుగా బోడా కిరణ్(ఏలూరు), గంటా సంధ్య(కైకలూరు), ప్రధాన కార్యదర్శులుగా గుండుమోలు మూర్తి రాజు (పోలవరం), నూతలపాటి శ్రీను (చింతలపూడి), కంకట వెంకట్రావు(ఉంగుటూరు), ఉదయగిరి కృపారావు(నూజివీడు), గొట్టేటి స్టాలిన్(దెందులూరు), చిడిపి రవి(పోలవరం), బొల్లే సీతారామయ్య (ఏలూరు), బేతపూడి వెంకటరమణ(కై కలూరు), జిల్లా సెక్రటరీలుగా నానాడి సాగర్, మల్లెల బాలస్వామి(చింతలపూడి), తెనాలి సునీల్, అంబటి సంజీవరావు(ఉంగుటూరు), డోలా రామకృష్ణ, కోరు అనిల్(నూజివీడు), గారపాటి నాగేశ్వరరావు, గొల్లా కిరణ్(దెందులూరు), నక్కా శివాజీ, కడితాల రాజు(పోలవరం), తోటకూర కిషోర్, ఇనుమనూరి జగదీష్(ఏలూరు), కొయ్యా గంగయ్య, బోడిగడ్డ కిషోర్(కై కలూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలుగా యడ్లపల్లి వెంకటేశ్వరరావు, సానపూడి ధర్మారావు, తనగ సురేష్(చింతలపూడి), చిన్నం ప్రసాద్, అంబటి నాగేంద్ర ప్రసాద్(ఉంగుటూరు), తిరువీధి ఆనందరావు, మోగటాడి శ్రీనాథ్(నూజివీడు), కొండే లాజర్, వాసే డొమినిక్ (దెందులూరు), గొట్టెలి చంద్రరావు, కర్రే ప్రకాష్‌రాజ్, కోలపూడి వసంత కుమార్, గంటా శ్రీనివాసరావు, గోక రామకృష్ణ(పోలవరం), ధనియాల ఈశ్వరరావు, కట్టింపూడి అనురాధ(ఏలూరు), జల్లి శౌరి, కాలి రత్నకుమార్(కైకలూరు).

జిల్లా వాణిజ్య విభాగ కమిటీ

ఏలూరు జిల్లా వాణిజ్య విభాగ కమిటీ అధ్యక్షులు చలువాది బాలకృష్ణ (ఏలూరు), జిల్లా ఉపాధ్యక్షులు వందనపు సూర్యప్రకాష్ (చింతలపూడి), వంటిపల్లి వెంకటేశ్వరరావు (పోలవరం), జిల్లా ప్రధాన కార్యదర్శులు గెద్దం అనిల్ కుమార్, బూర్లగడ్డ సుబ్బారావు (ఏలూరు), ఉర కల్యాణి (కైకలూరు), కర్పూరం గుప్త (చింతలపూడి), వంకాయల ఏడుకొండలు (ఉంగుటూరు), నడిపల్లి చంద్రశేఖరరావు (పోలవరం), బండారు శ్రీకాంత్ (నూజివీడు), గంగిరెడ్డి వెంకటేశ్వరరావు (దెందులూరు), జిల్లా సెక్రటరీలు పచ్చిపులుసు సుజన్, లంకలపల్లి దుర్గాప్రసాద్ (ఏలూరు), చెదళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, యండూరి సుబ్రహ్మణ్యం (కైకలూరు), ముందూరు అబ్బులు, పైరెడ్డి శేఖర్‌రెడ్డి (చింతలపూడి), ఒబిలిశెట్టి దుర్గాప్రసాద్, కొట్టు నరేష్ (ఉంగుటూరు), కాకిరాల చక్రవర్తి, తళ్లారి మహేష్ (పోలవరం), కమ్మిది రాంబాబు, తాడేపల్లి సురేంద్ర బాబు (నూజివీడు), సొంగల ఉమామహేశ్వరరావు, మహబూబ్ సుభానీ (దెందులూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలు నొడగాని లక్ష్మణరావు (ఏలూరు), చొప్పారపు విజయ్‌కుమార్, ఆనందాసు శివనాగేంద్ర (కైకలూరు), గుర్రాల రవి, తడికిమళ్ళ శివరామకృష్ణ (చింతలపూడి), నక్కిరి పెద్దిరాజు, భానుపూడి లక్ష్మీనారాయణ (ఉంగుటూరు), మద్దు సతీష్, కంకడాక వెంకట చక్రధరరావు, రంకిరెడ్డి నాగేశ్వరరావు (పోలవరం), బూర్ల శ్రీను, తలారి రంగారావు (దెందులూరు), మొరంపూడి శ్రీహరి, కవిలంపాటి కిషోర్ (నూజివీడు).

వికలాంగుల విభాగ కమిటీ

ఏలూరు జిల్లా వికలాంగుల విభాగ కమిటీ అధ్యక్షులు కల్లా నాగేశ్వరరావు (ఏలూరు), జిల్లా ఉపాధ్యక్షులు పెండ్ర ఏడుకొండలు (నూజివీడు), కట్నేని తులసీరామ్ (దెందులూరు), జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజా రమేష్ (చింతలపూడి), కోనా వీరవెంకట సత్యనారాయణ (ఉంగుటూరు), బొంతు జశ్వంత్ నాయక్ (పోలవరం), గోసాల రాజేష్ (కైకలూరు), జిల్లా సెక్రటరీలు ఆడమిల్లి జనార్దనరావు, తాటికొల్ల నాగమణి (చింతలపూడి), ఆందూరి కొండయ్య, కిలారి వెంకటకృష్ణ (ఉంగుటూరు), చింతా నాగేశ్వరరావు, షేక్ సుభానీ (పోలవరం), కాగిత శ్రీనివాసరావు, కడవళ్ళ సామ్యూయేలు (కైకలూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలు బోడా రామారావు (చింతలపూడి), చింట్ల ఏసు, తిప్పా ప్రసాద్ (ఉంగుటూరు), కలపాల శ్రీను (పోలవరం), నాగిడి నర్సింహస్వామి, పోనులేటి బాలస్వామి (కైకలూరు).

జిల్లా చేనేత విభాగ కమిటీ

ఏలూరు జిల్లా చేనేత విభాగ కమిటీ అధ్యక్షులు దొంతంశెట్టి సత్యనారాయణ (ఉంగుటూరు), జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు భావనరుషి (చింతలపూడి), గుద్దే రాజరాజేశ్వరరావు (ఏలూరు), జిల్లా ప్రధాన కార్యదర్శులు సోమాని ఈశ్వరరావు (ఉంగుటూరు), పిప్పుక సోమరాజు (ఏలూరు), గుడ్డాల శ్రీనివాసరావు (నూజివీడు), చిట్టూరి సూర్యవెంకట పోతురాజు (పోలవరం), తుమ్మచర్ల ఏసు (కై కలూరు), జిల్లా సెక్రటరీలు గోలి సూర్యభాస్కరరావు, చిక్కాల వెంకటేశ్వరరావు (ఉంగుటూరు), పంపన విజయకుమారి, బోశెట్టి సోములు (ఏలూరు), బండారు శ్రీనివాసరావు, కూసం శోభనాచలం (నూజివీడు), కుసుంబాల నాగేశ్వరరావు (పోలవరం), జొన్నద్దుల రామస్వామి, బొంతు నాగభూషణం (కై కలూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలు ముప్పన సత్యనారాయణ, తీడా శివప్రసాద్ (ఉంగుటూరు), సిద్దాని సూర్యనారాయణ (ఏలూరు), మల్లమల్లి మూర్తి (నూజివీడు), కొత్తరాపు శ్రీనివాసరావు, ఉడతా రవి కుమార్ (కైకలూరు).

జిల్లా యువజన విభాగం కమిటీ

ఏలూరు జిల్లా యువజన విభాగం కమిటీ అధ్యక్షులుగా పడమటి గిరిబాబు గౌడ్ (చింతలపూడి), జిల్లా ఉపాధ్యక్షులు చల్లారి నాగబాబు (దెందులూరు), గడిరాజు మణికిషోర్ వర్మ (కై కలూరు), జిల్లా ప్రధాన కార్యదర్శులు కవులూరి లోకేశ్వరరావు (నూజివీడు), అడ్డాడ నాగరాజు (ఉంగుటూరు), దేవిశెట్టి ఆనందరమేష్ (పోలవరం), నిమ్మల సాయిబాబు (కైకలూరు), సబ్బితి రాజేంద్ర (ఏలూరు), కామిరెడ్డి బాలవెంకటరత్నం (దెందులూరు), గోగు రాఘవ (చింతలపూడి), జిల్లా సెక్రటరీలు పామర్తి రాధాకృష్ణ, నెరుసు రాజేష్ (నూజివీడు), మద్దిపాటి నవీన్, వగ్వాల నాని (ఉంగుటూరు), తాడంకి రాజేష్, దేదాసి ప్రేమ్‌బాబు (కైకలూరు), డెక్కత జయరామ్‌రెడ్డి, యాచర్ల ఉమామహేశ్వరరావు (ఏలూరు), చిటికెన నాగార్జున (పోలవరం), పమ్మి కృపాసామ్యూల్, ఆరేపల్లి వీరాంజనేయులు (దెందులూరు), రామరాజ్ నాయక్, కోటగిరి ఎంకే గాంధీ (చింతలపూడి), జిల్లా జాయింట్ సెక్రటరీలు కోనా రమేష్, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పరిమి రాజేష్ (నూజివీడు), దిలీప్ మిరియాల, ప్రగడ సోంప్రకాష్, దాసు మోహన్‌దాసు (చింతలపూడి), సైదు శివకృష్ణ, చదరవాడ కిషోర్ (ఉంగుటూరు), ఆలపాటి రవీంద్ర, సున్నా ఫణీంద్ర (దెందులూరు), తెల్లా సురేష్, బీరపోగు సరిత (ఏలూరు), చల్లగుళ్ళ శ్రీకాంత్, మెండ్రూ చార్లెస్ (కైకలూరు), కొల్లి పురుషోత్తం, ప్రముదుల ఉదయ్, పేరాబత్తుల వినయ్, పోడెం శ్యామ్‌కుమార్, కొల్లూరి దినేష్ (పోలవరం).

వైఎస్సార్ టీయూసీ కమిటీ

ఏలూరు జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కమిటీ అధ్యక్షులు పాలడుగు మురళీశ్యామ్ (ఏలూరు), జిల్లా ఉపాధ్యక్షులు మార్గాని నారాయణ (నూజివీడు), తోట పద్మారావు (దెందులూరు), జిల్లా ప్రధాన కార్యదర్శులు గౌరిపర్తి శ్రీనివాసరావు (ఏలూరు), బర్రె చంద్రశేఖర్ (నూజివీడు), తొండా రాజు (పోలవరం), పులిపాకల ప్రసాద్ (చింతలపూడి), జినిపల్లి సాంబ (దెందులూరు), జయమంగళ కాసులు (కైకలూరు), గోపు బాలాజీ (ఉంగుటూరు), జిల్లా సెక్రటరీలు దొడ్డి వరప్రసాద్, తానా బలుసుబాబు (ఏలూరు), దుబ్బాక మరియదాసు, ఎండీ రఫీ (నూజివీడు), రూపా ఆంజనేయులు, గానాల బాబ్జీ (పోలవరం), మద్దాల రాజు, కొలుసు గోపి (ఉంగుటూరు), బూరుగుపల్లి సూరిబాబు, కొవ్వూరు వెంకటేశ్వర్లు (చింతలపూడి), గొల్లా సూర్యచంద్రరావు, పగడాల ఏసుబాబు (దెందులూరు), పెద్ది వీరయ్య, జంపన వెంకటనర్సింహరాజు (కైకలూరు), జిల్లా జాయింట్ సెక్రటరీలు నేతల కోటేశ్వరరావు, బుద్దా నాగసూరిబాబు (ఏలూరు), ముడి పాపారావు, హరికోటి వరప్రసాదరావు (నూజివీడు), కొత్తా నాగరాజు, కుసునూరి భుజంగరావు (పోలవరం), షేక్ వలీ, మోగపర్తి కృపావరం (చింతలపూడి), ఉద్రగొండ వెంకన్న, జానా మోహన్ (దెందులూరు), నున్నా కృష్ణబాబు, చింతా అశోక్ కుమార్ (కైకలూరు), పతివాడ శ్రీనివాస్, పొనుకుమత్తి బాబ్జి (ఉంగుటూరు).

వైఎస్సార్ సేవాదళ్ కమిటీ

ఏలూరు జిల్లా వైఎస్సార్ సేవాదళ్ కమిటీ అధ్యక్షులు బలే నాగరాజు (కైకలూరు), జిల్లా ఉపాధ్యక్షులు జినిగి కిషోర్‌బాబు (పోలవరం), దేవరగుంట మధు (నూజివీడు), జిల్లా ప్రధాన కార్యదర్శులు మంగినేని రామకృష్ణ (కైకలూరు), కోరాడ బాబు (ఏలూరు), రామిశెట్టి శ్రీనుబాబు (ఉంగుటూరు), పిల్లంగోళ్ళ వెంకటేశ్వరరావు (పోలవరం), చెరుకూరి రమేష్ (నూజివీడు), గుట్టా మాధవరావు (చింతలపూడి), తోటా సాయిబాబా (దెందులూరు), జిల్లా సెక్రటరీలు రాచూరి మోహన్‌కుమార్, చెన్నంశెట్టి సోమేశ్వరరావు (కైకలూరు), మేతర సురేష్, మోటేపల్లి పూర్ణ (ఏలూరు), ఎలిశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ (ఉంగుటూరు), వీరంకి మహాలక్ష్మణుడు, కుంచర్లపాటి నాగరాజు (పోలవరం), శీలం రామ్మోహనరావు, అచ్చి కాసులు (నూజివీడు), బొమ్మగంటి శ్రీధర్, బజే కిషోర్ (దెందులూరు), నరేంద్రరాజు, పసుపులేటి నాగరాజు (చింతలపూడి), జిల్లా జాయింట్ సెక్రటరీలు కారేటి భాస్కరరావు, వల్లూరి ఆదినారాయణ (కైకలూరు), కొమ్మిని అనిల్, అబ్బుదాసు పద్మ (ఏలూరు), దాసరి సురేష్, లోకిన వినోద్ (ఉంగుటూరు), పదిలం సత్యనారాయణ, పల్లగాని వెంకటదుర్గారమేష్, చిక్కాల బుచ్చిరాజు (పోలవరం), కటారి రమేష్, దావు రామకృష్ణ (నూజివీడు), ఉక్కిర్తి నాగేశ్వరరావు (దెందులూరు), ఆడబాల రాంబాబు, ఏడుకొండలు, బొప్పన దుర్గారావు (చింతలపూడి).

21న అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలి

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయంలో ఒక సంవత్సర కాలానికి తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు రెండు (2) అసిస్టెంట్ అకౌంటెంట్ గ్రేడ్ ఐఐఐ, ఒక (1) డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే అసిస్టెంట్ అకౌంటెంట్ గ్రేడ్ ఐఐఐ పోస్టుకు 55 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యా అర్హత ధ్రువపత్రాలు, అట్టెస్టేషన్ చేసిన వేరొక కాపీతో సహా జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయంలో ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు వ్యక్తిగతంగా హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.